# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 సోమవారం 23 ఫిబ్రవరి 2026


## నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక. జిల్లా కలెక్టర్ .

పుట్టపర్తి ఫిబ్రవరి 22 సీమ వార్త.



ఈ నెల 23న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.




# నేతలు మారిన... రైతు తలరాత మారదా!

....దశాబ్దాలుగా ఫలితమివ్వని పంటలు... రైతు దివాళా... కనికరం లేని ప్రకృతి.

ఎక్కడ చూసినా క్రాప్ హాలిడే... ఎంతచేసినా చాలీ చాలని ప్రభుత్వ సహాయం

వలసలను ఆపలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం.. అగిన విద్యార్థుల చదువులు...యువతుల వివాహాలు

ప్రతి ఇంట్లో తిష్టవేసిన కరువు



( అనంతపురం --- సీమవార్థ ):

మరీ దారుణం..రైతన్నలకు తీరని అన్యాయం...ప్రకృతి పగపట్టినా, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసినా, పూర్తిగా పంట దిగుబడి వైఫల్యం చెందినా , పంట పెట్టుకుని బడులు తిరిగిరాకున్నా, జీవితం మొత్తం అప్పుల మయంగా మారినా అలసి సొలసిన రైతన్న దిగాలుపడలేదు. రేపటిపై ఆశతో కష్టాలలో సుఖాన్ని వెతుకుతూ ప్రతి ఏటా అప్పులు చేస్తూ పంటలు సాగు చేస్తూ దశాబ్దాలు గడిపాడు.కాగా గత ఐదారేళ్లుగా ఇక అప్పులు కూడా దొరకక, పంట సాగుకు పెట్టుబడులు సమకూరక వ్యవసాయం ఇక చేయలేనని చేతులెత్తేశారు. క్రాప్ హాలిడే ప్రకటించారు. దేనితో కుటుంబంలో అందరకు ఐదు వేళ్ళు లోనికి వెళ్ళడం కష్టమైంది. పిల్లల చదువులు, వివాహాలు ఆగిపోయాయి. ప్రత్యామ్నాయ జీవన విధానాలు ఏవి అందుబాటులో లేక కుటుంబాలకు కుటుంబాలే ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు.వలసల నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు పెద్దగా ఫలించడం లేదు. ఇలాంటి పరిస్థితులు నిన్న మొన్న కాదు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ఖరీఫ్ పై ప్రతిఏటా ఆశలు వదులుకోక తప్పడం లేదు. గత ఏడాది ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వర్షపాతం సంతృప్తి కరంగా నమోదు అయింది.అయితే అకాల వర్షం కావడం..సరిగ్గా రైతులు ఆశలు పెట్టుకున్న వేరుశనగ పిందె బలుపెక్కి కాయగా మరే సమయంలో భారీ వర్షాలు రావడంతో పిందె దశలో పంట పూర్తిగా పాడైపోయింది. పైరు భారీగా పెరిగి లోపల పిందె పిందేగానే మిగిలిపోవడంతో రైతు పరిస్థితి తల్లకిందులుగా మారింది. ప్రభుత్వం కృష్ణా జలాలను కాలువల ద్వారా అనంత జిల్లాకు తీసుకువచ్చినా ఇప్పటికి చాలా గ్రామాలకు వేసవి దాహం తీరలేదు. అందరూ రైతులకు పంటల సాగుకు అవసరమైన సాగు నీరు అందడం లేదు. వాత్సవానికి మొత్తం రైతులలో 30 శాతం మందికి మాత్రమే నీటి వసతి కలిగి పంటలు సాగుచేసే అవకాశం ఉంది. మిగిలిన 70 శాతం మంది మెట్టసాగుపై ఆధారపడిన సంగతి విదితమే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి ప్రకటించినట్లు జిల్లాను ఆర్టికల్చర్ హబ్ గా మార్చినట్లు కాదు. పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహాలు ఇచ్చి రైతును ప్రోత్సహించడంతో కనీసం ఓ 15 శాతం మంది రైతుల జీవనయానం సక్రమంగా సంతృప్తిగా - మిగతా3లో

## అనంత లో...ఇంటర్ కు సర్వం సిద్ధం..!!

....విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి పుకార్లను నమ్మొద్దులి

.....సందేహల నివృత్తి కొరకు ప్రాంతీయ పర్యవేక్షణ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు 08554 277626లి

....యం. వెంకటరమణ నాయక్, కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి

అనంతపురము, ఫిబ్రవరి 22: సీమ వార్త




లిరేపటినుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు 64 కేంద్రలలో అన్ని మౌలిక వసతులను కల్పించినట్లు, విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను ఒక గంట ముందే చేరుకోవాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయుటకు అన్ని సౌకర్యాలను ఏర్పటు చేసినట్లు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వెంకటరమణ నాయక్ తెలిపారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సామాజిక మాధ్యమాలలో వచ్చు పుకార్లను నమ్మరాదని, జిల్లాలో ప్రశ్నాపత్రాల కొరత లేదని, ప్రశ్న పత్రాలపై సందిగ్ధం లేదని, కావున విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనకు గురి కానవసరం లేదని, విద్యార్థుల మరియు తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేయుటకు ప్రాంతీయ పర్యవేక్షణ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు, (08554 277626) కావున విద్యార్థులు లేదా తల్లితండ్రులు తమ సందేహాలను కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి నివృత్తి చేసుకోవలయునని తెలియచేసారు.పరీక్ష హాల్ లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్, స్మార్ట్ వాచ్ లు తీసుకు వెళ్ళరాదు. హాల్ టికెట్ తప్పని సరిగా తీసుకువెళ్లాలి. పరీక్ష వ్రాయు విద్యార్థులు పరీక్ష హాలునందు తను వ్రాస్తున్న సబ్జెక్టు కు సంబంధించిన ప్రశ్నపత్రము అందిందా లేదా సరి చూసుకోవలెనన్నారు. అలాగే పరీక్షల పర్యవేక్షణకు జిల్లా పరీక్షణ నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లను, ఎనిమిది మంది సిట్టింగ్ స్కాడ్ లను నియమించడం జరిగిందని, పరీక్షలు జిల్లాలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకున్నట్లు యం. వెంకటరమణ నాయక్, కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి తెలిపారు.

## అబ్రద కబ్రా...డిక్కీ బాబు..!!

....రైస్ పుల్లింగ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న డీకే బాబు అరెస్టు..

....మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన కదిరి డిఎస్పి..

కదిరి ఫిబ్రవరి 22 సీమ వార్త.





రైస్ పుల్లింగ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న తలుపుల మండలానికి చెందిన డీకే బాబు ను అరెస్టు చేసినట్లు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి తెలిపారు. ఆదివారం కదిరి రూరల్ పోలీస్ స్టేషన్లో సిఐ నాగేంద్ర తో కలిసి మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. చింతకుంట క్రిష్టా రెడ్డి బురుజుపల్లి గ్రామము, తలుపుల మండలం లోని బురుజు పల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి మీ అరెస్టు చేసి అతని వద్ద నుంచి బ్లాక్ ఫార్చునర్ వాహనము,. మూడు సెల్ ఫోన్లు, రూ. 1,08,940/- నగదు . ఐదు రాగి చెంబులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. ముద్దాయి చింతకుంట క్రిష్టా రెడ్డి తన దగ్గర రైస్ పుల్లింగ్ మహిమ గల రాగి చెంబును తయారుచేసే విద్య తనకు తెలుసునని దాన్ని తయారు చేసి మార్కెట్ లో రెండు కోట్ల రుపాయలుకు అమ్మవచ్చునని ఆ మహిమ గల రాగి చెంబుని తయారు చేసి దానిని అమ్మి ఫిర్యాదికి రెండు కోట్ల రూపాయలు లాభంగా ఇస్తానని మోసపు మాటలు చెప్పినాడని. ముద్దాయి చింతకుంట క్రిష్టా రెడ్డి ఏ ఇ.ఖ బాబు ఏ డిక్కి బాబు చెప్పిన మోసపు మాటలు నమ్మి ఫిర్యాది 2025 వ సంవత్సరం జూన్ నెల మొదటి వారంలో ఐదు లక్షల రూపాయలు నగదు రూపంలో ఇచ్చినాడని. తరువాత 2025 వ సంవత్సరం జులై నెలలో తిరిగి ఐదు లక్షల రూపాయలు నగదు రూపంలో ఇచ్చినాడని. - మిగతా3లో

సీమ వార్త తెలుగు దినపత్రిక

# కేజీబీవీ పాఠశాలలో "మన్ కీ బాత్" వీక్షణ.

**– విద్యార్థుల్లో జాతీయ చైతన్యానికి బీజేవైఎం ప్రేరణ.**

**ధర్మవరం ఫిబ్రవరి 22, సినిమా వార్త:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ ) పాఠశాలలో భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో "మాన్ కి బాత్ " కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించడం జరిగింది. జిల్లా బీజేవైఎం నాయకులు కప్పల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా జరిగింది. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "మన్ కీ బాత్" ద్వారా దేశాభివృద్ధి, యువత బాధ్యతలు, ఆత్మనిర్భర్ భారత్, స్వచ్ఛ భారత్, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి పలు అంశాలపై ఇచ్చిన ప్రేరణాత్మక సందేశాలను విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు.ప్రధానమంత్రి గారు




తెలియజేసిన అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థినులు తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరిచి మంచి ప్రతిభ కనబరిచారు. ఇందులో 1వ, 2వ, 3వ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయగా, పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకంగా పెన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు పోటీ పరీక్షల పట్ల ఆసక్తి పెంపొందించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం నాయకులు కపాడం చందు, మాతంగి పరశరామ్ బాబు, ముసుగు గంగాధర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) యువతలో జాతీయతా భావం పెంపొందించటం, సమాజ సేవా దృక్పథం పెంచటం మరియు దేశాభివృద్ధిలో యువశక్తిని భాగస్వామ్యం చేయటం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.

# బడ్జెట్ లో నేతన్నలకు ప్రభుత్వం మొండిచేయి

**---- న్యాయం జరిగే వరకు పోరాడుతాం**

**---- నేతన్న నేస్తం పథకం వెంటనే అమలు చేయాలి**

**---- భారీగా జరిగిన చేనేత గర్జనలో నీలూరు రుషింగప్ప**

**( మంగళగిరి -- సీమ వార్త);**.రాష్ట్రంలో వ్యవసాయ రంగం తరువాత అతిపెద్ద పరిశ్రమ చేనేతల సంక్షేమానికి, రంగం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం దారుణం...ప్రభుత్వం కళ్ళు తెరిచి న్యాయం చేసేవరకు పోరాడుతామని జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప అన్నారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నేతన్నలు పాల్గొన్న ఛలో మంగళగిరి చేనేత గర్జన విజయవంతం చేశారు. మంగళగిరి లో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద నుండి చేనేత విగ్రహం వరకు బారి ర్యాలీ తో చేనేత కార్మిక సంఘాలు చేనేత సహకార సంఘాలు కలిసి కట్టుగా ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలూరి రుషింగప్ప సభలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించ కుండా చేనేత కార్మికుల కు అన్యాయం చేశారని అవేదన వ్యక్తం చేశారు. తక్షణం రెండు వేల కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నేతన్న నేస్తం పథకం అమలుచేయాలన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి రూ. 25 వేలు మంజూరు చేయాలని అలాగే నూలు పట్టు రాయితీ ఇవ్వాలన్నారు. మహాత్మాగాంధీ బునకర్ యోజన పథకం పునరుద్ధరించి ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని చేనేత పింఛన్లుకు నిబంధనలు సడలించి అర్హులకు వెంటనే పింఛన్లు మంజూరు అమలుచేయాలన్నారు. చేనేత కార్మికులకు పని కల్పించి, కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ ఎత్తివేయాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే చేనేత కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ ను వెంటనే బాధ్యతల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా




చేనేత కార్మిక సంఘాలు చేనేత సహకార సంఘాల నాయకులు ,చేనేత ఐక్య వేదిక సంఘం నాయకులు లింగం రామచంద్ర ,వెంకటరమణ ,పప్పు దుర్గా రమేష్, పిల్లలమర్రి నాగేశ్వర రావు, నాగరాజు , వెంకటేశ్వర్లు, నరసింహులు, కొండప్ప, బండలాది మంది చేనేత కార్మికులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాయలసీమ నాలుగు జిల్లాలనుండి మాత్రమే కాక నెల్లూరు, చీరాల, మంగళగిరి, విజయవాడ తదితర ప్రాంతాలనుండి ఈ కార్యక్రమానికి ఉత్సాహంగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు రుషింగప్ప తెలిపారు.

## వానవులు పొలంలో 14 రకాల విత్తనాలు సాగు.

**గోరంట్ల ఫిబ్రవరి 22 సీమ వార్త :** గోరంట్ల మండలం లోని వానవోలు యూనిట్ పరిధిలోని వానవోలు లో శ్రీనివాసులు అనే రైతుకు చెందిన ఎకరరా పొలంలో పిఎండిఎస్ వేయించడం జరిగింది. ఇందులో అలసందులు, జొన్నలు, మొక్కజొన్నలు, పెసలు, అనుములు, సజ్జలు, కొర్రలు, రాగులు, అకుకురలు, పాలకూర, మెంతికూర, గోంగూర, దనియాలు, ముల్లంగి,టమోటో, మిరప తో పాటు 14 రకాల విత్తనాలను వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ నరసింహమూర్తి తోపాటు పలువురు పాల్గొన్నారు.



## గాయపడ్డ ఆటో డ్రైవర్ కు... పాల్యం సుధాకర్ సాయం.

**నల్లచెరువు ఫిబ్రవరి 22 సీమ వార్త :** నల్లచెరువు మండలానికి చెందిన కుళ్లాయప్ప అనే ఆటో డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో చెల్లించి పోయిన మండల వాసి సమాజ సేవకుడు బెంగళూరులో స్థిరపడ్డ వ్యాపారవేత్త పాల్యం సుధాకర్ తనకు బాధ్యతగా రూ, 10 వేలు ఆర్థిక సాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దాత సుధాకర్ నల్ల చెరువు మండలం తో పాటు కదిరి నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో ఎవరికి ఆపద వచ్చి ఆయన్ను అభ్యర్థించిన వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవడంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.




## 44 వ నెల పౌష్టికహారం పంపిణి చేసిన..... సత్యన్నసేనబికొక్కంటిక్రాస్....

**తనకల్లు, ఫిబ్రవరి 22 సీమ వార్త న్యూస్...:** శ్రీ సత్యసాయి (అనంతపూర్)జిల్లా తనకల్ మండలం కొక్కంటి క్రాస్ "సత్యన్న సేన " సభ్యుల అధ్వర్యంలో ఈరోజు అయిదుగురు గర్భిణీ స్త్రీల కు ఆరు రకాల పౌస్టిక ఆహారాన్ని అందజేయడం జరిగింది.... కరోనా సమయంలో.. తరువాత కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ... దానికి కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌస్టిక ఆహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేయడం జరుగుతుంది. ప్రతి నెలా మా ప్రాంతం(మా నోటీస్ కు వచ్చిన) లో ఉన్న నిరుపేద గర్భవతులకు నెలలు నిండేవరకు సత్యన్న సేన ఆధ్వర్యంలో పౌస్టికాహారం అందజేయడం జరుగుతోంది. ...ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాత అయిన సత్యకుమార్ యాదవ్ (రాష్ట్ర వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి)గారికి ధన్యవాదాలు జై హింద్ వందేమాతరం భారత్ మాతా కి జై ఈ కార్యక్రములో సత్యన్న సేన టీం సభ్యులు, మరియు గర్భవతులు పాల్గొన్నారు.



## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నీ కలిసిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్.



**మడకశిర ఫిబ్రవరి 22 సీమ వార్త :** పట్టణం లోని బాలాజీ నగర్ నందు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తో ఆదివారం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ కలవడం జరిగింది. నియోజకవర్గంలో ఉన్న ఆర్యవైశ్యుల వారి స్థితిగతుల గురించి చర్చించి మరియు కూటమి ప్రభుత్వంలో వాణిజ్యపరంగా వర్తకులకు సులభతరంగా సంస్కరణలు ప్రవేశపెట్టిందని, మరియు ఆర్థికంగా రాజకీయంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్యవైశ్య కులస్తులను బలోపేతం చేయడం కోసం కృషి చేస్తామన్నారు , రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు మద్దతుగా నిలవాలని అభివృద్ధికై పట్టం కట్టే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నాగరాజు, ఆర్యవైశ్య నాయకులు కట్టా కిషోర్, ఆది, రమేష్, ప్రణీత్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ కృత్రిమ మేధస్సు ప్రభావ సదస్సుపై బహుజన్ సమాజ్ పార్టీ ఆగ్రహం.

**ధర్మవరం ఫిబ్రవరి 22,సీమ వార్త:** ధర్మవరం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ విడుదల చేసిన ప్రకటనలో, 2026 ఫిబ్రవరి 20 మరియు 21 తేదీలలో నిర్వహించిన ఇండియా ఏ ఐ ఇంపాక్ట్ సుమ్మిట్ 2026 (భారత్ కృత్రిమ మేధస్సు ప్రభావ సదస్సు2026) దేశ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన సదస్సు అని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు పాల్గొని తమ సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడం భారతదేశ ప్రతిష్టను మరింత పెంచిందని తెలిపారు.అలాంటి అంతర్జాతీయ వేదికపై దేశ అభివృద్ధిని ప్రోత్సహించాల్సిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ప్రవర్తించిన తీరు పూర్తిగా ఖండనీయం అని అన్నారు. దేశ పరువు ప్రతిష్టలను దెబ్బతీసే చర్యలు బట్టలు విప్పి అర్ధనగ్న ప్రదర్శన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. నిరసనలు తెలపడానికి చట్టబద్ధ మార్గాలు ఉన్నప్పటికీ, దేశ గౌరవాన్ని అవమానించే విధంగా వ్యవహరించడం అసంగతమని స్పష్టం చేశారు.అదనంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు మరియు ప్రవర్తన దేశ ప్రయోజనాలకు హానికరంగా మారుతున్నాయని విమర్శించారు. దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఆ పార్టీని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చర్యలు దేశానికి ముప్పుగా మారుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వంపై కూడా తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తూ, ముఖ్యంగా రాహుల్ గాంధీ నాయకత్వం అసమర్థంగా ఉందని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల కంటే రాజకీయ లాభనష్టాలను ముందుకు పెట్టే విధానం సరైంది కాదని విమర్శించారు.దేశ అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువత భవిష్యత్తు కోసం ప్రజలు చైతన్యంతో నిర్ణయం తీసుకోవాలని,దేశ ప్రయోజనాలను కాపాడే శక్తులకు మద్దతు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు.



## నేటి నుండి ఎల్లమ్మ తిరుణాల

**టి సుండుపల్లె ఫిబ్రవరి 22 సీమ వార్త:** మండల కేంద్రానికి సమీపంలోని చెన్నంశెట్టిపల్లెలో వెలసి ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, మంగళహారతులు నిర్వహించనున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించగా, గుర్రాల రథంపై అమ్మవారిని ఊరేగించనున్నారు. గురువారం బోనాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసం ఎంతో అవసరం.

**– మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య.**

**ధర్మవరం ఫిబ్రవరి 22,సీమ వార్త ;** ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసం ఉంటే సంతోషకరమైన జీవితం లభిస్తుందని మునిసిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఐదవ సచివాలయం వద్ద గల శివానగర్ పార్కు నందు ప్రభుత్వ వారి ఉత్తర్వులు మేరకు హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ హ్యాపీ సండే కార్యక్రమాల్లో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా యోగా కరాటే వివిధ రకమైన పాటలు, నాట్యాలు, భరతనాట్యం లాంటి కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కూడా మున్సిపల్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిఓ భాస్కర్ రాయల్, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వైకాపా ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు

**మడకశిర ఫిబ్రవరి 22 సీమ వార్త** :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్, పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి ,మడకశిర ఇన్చార్జి ఈర లక్కప్ప ఆధ్వర్యంలో వైబి హళ్లి పంచాయతీ వైబి హళ్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి పంచాయతీ అధ్యక్షులు వైసి బాలకృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు అశ్వత్ రామప్ప, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు తులసి రెడ్డి, ఎల్ మారుతి కృష్ణయ్య గౌడ్ గోవర్ధన్ రెడ్డి రాఘవేంద్ర రంగనాథ్ నరసింహారాజు శ్రీరామప్ప శివ ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## నేడు కోటా లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం.

**గుత్తి సీమ వార్త. ఫిబ్రవరి 22:** గుత్తి పట్టణంలోని కోటవీధి లో వెలసిన శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం వెల్లడించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆంజనేయులు తో పాటు మరికొందరు ఆదివారం ఎందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరసింహస్వామి మాలాధారణ ధరించిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సోమవారం నిర్వహించి తలపెట్టిన కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో రావాలని వారి పిలుపునిచ్చారు. కళ్యాణోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని అందులో భాగంగానే రాత్రి గరుడ సేవా కార్యక్రమాన్ని సైతం నిర్వహిస్తున్నామని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పట్టణంలోని ప్రముఖులు మరియు ప్రజల సహకరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు



## సిద్దేశ్వరుని దర్శించుకున్న రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కేఎన్ పల్లి సురేష్

**అమరాపురం ఫిబ్రవరి 22 సీమవార్త:** మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్ధేశ్వర స్వామి దేవాలయాన్ని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి కే ఎన్ పల్లి సురేష్ ఆదివారం సందర్శించి సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు అనంతరం మొక్కుబడిగా అగ్నిగుండంలో ధూపం వేసి స్వామివారికి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ విధంగా దొడ్డేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రసాద్ మరియు నాయకులు పాల్గొన్నారు.



# మా కుటుంబానికి గర్వకారణమైన రోజు

## శివయ్య నాయుడు పార్థివదేహానికి నివాళులర్పించిన గుట్ట బాబు



**టి సుండుపల్లి ఫిబ్రవరి 22 సీమ వార్త:** మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామం అప్పయ్య గారి పల్లి కొత్త నాయుని వారిపల్లె కు చెందిన గురిగింజ కుంట రామప్ప నాయుడు పెద్ద కుమారుడు గురిగింజకుంట శివయ్య నాయుడు పార్థివ దేహానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మల్లప్ప నాయుడు, శ్రీరాములు నాయుడు వెంకటేశ్వర్ నాయుడు, రామప్ప నాయుడు ,శ్రీనివాసులు నాయుడు, నరసింహనాయుడు,రామయ్య, సుబ్బరామప్ప నాయుడు శివకుమార్ నాయుడు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**టి సుండుపల్లె ఫిబ్రవరి 22 సీమ వార్త:** వేరుశనగ పంటను అడవి పందుల నుండి రక్షించుకొనుటకు విద్యుత్ వైర్ తీసి ప్రమాదవశాత్తు అందులో తీసిన వ్యక్తి తగులుకొని చనిపోయిన సంఘటన చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ లోని అప్పయ్య గారి పల్లె కొత్త నాయనవారిపల్లెలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. కొత్త నాయుని వారిపల్లికు చెందిన గురి గింజ కుంట రామప్ప నాయుడు కుమారుడు శివయ్య నాయుడు శనివారం రాత్రి సమయంలో వేరుశనగ పొలాన్ని అటవీ జంతువుల నుండి కాపాడుకునేందుకు విద్యుత్ వైర్ తీసి ప్రమాదవశాత్తు ఆ విద్యుత్ వైరుకు తగులుకొని అతనే చనిపోయాడు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు మాట్లాడుతూ.. మండలంలో అటవీ జంతువుల నుండి పంటలను రక్షించుకోవడం కోసం విద్యుత్ వైర్లు తగిలించడం చట్టరీత్యా నేరమనీ, ఇలా విద్యుత్ వైర్లు తగిలించడం ఎవరికైనా తెలిస్తే తమ శాఖ అధికారులకు కానీ తమకు గానీ సమాచారం అందిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పంటల రక్షణ కోసం సోలార్ విద్యుత్ ను తమ పంట పొలంలో అమర్చుకొని రక్షించుకోవాలని సోలార్ విద్యుత్తుతో ఎలాంటి ప్రాణ నష్టం ఉండదని ఇలా విద్యుత్ వైర్లు తీసుకోవడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని దయవుంచి మండలంలో ఎవరు ఇలాంటి పనులు చేయవద్దని ఆయన పేర్కొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సతీమణి





**మడకశిర ఫిబ్రవరి 22 సీమ వార్త** : మండల పరిధిలోని కల్లుమరి గ్రామం లో ఆదివారం జరిగిన మారెమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం. ఎస్. రాజు గారి సతీమణి ఎం. ఎస్ ఉమదేవి.. అనంతరం గ్రామ మహిళలు ఉమాదేవి కి ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, గుండుమల ఎక్స్ సర్పంచ్ చంద్రప్ప పలువురు టిడిపి నాయకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి





**మడకశిర ఫిబ్రవరి 22 సీమ వార్త:** నియోజకవర్గం పరిధిలోని గుడిబండ మండలంలో ఆదివారం జరిగిన శ్రీ వాసవి కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిలు గా పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం. ఎస్ రాజు సతీమణి ఎం. ఎస్ ఉమదేవి., ఆర్యవైశ్య రాష్ట్ర వెల్ఫర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ , ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప, సింగల్ విండో అధ్యక్షులు మందనకుంటప్ప, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మానవత నెలవారి సమావేశం



**టి సుండుపల్లి ఫిబ్రవరి 22 సీమ వార్త:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సుండుపల్లి మండల నెలవారి సమావేశం ఆదివారం సుండుపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగింది. సమావేశంలో మార్చి నెలలో సంస్థ తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరంగా చర్చించారు. రాబోయే నెలలో అవసరమైన ప్రాంతాల్లో ప్రజలు కూర్చోవడానికి సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే ఈ నెలలో నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, అందుకు సహకరించిన దాతలకు మరియు పాల్గొన్న ప్రతి మానవత సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెలలో స్వర్గస్తులైన మానవత కుటుంబ సభ్యులను స్మరించుకుంటూ వారికి సంతాపం తెలియజేసి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## మా కుటుంబానికి గర్వకారణమైన రోజు

**.... టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి**



**మడకశిర ఫిబ్రవరి 22 సీమ వార్త** :మా కుటుంబానికి ఈరోజు గర్వకారణమైన రోజు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తెలిపారు. ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మా కుమారుడు డా. అభ్యుదయ్ దోని ఈ రోజు విజయవంతంగా ఎం బి బి ఎస్ పూర్తి చేసి పట్టభద్రుడయ్యాడు అనే సంతోషవార్తను మీతో పంచుకుంటున్నాను. అతని కృషి, పట్టుదల, అంకితభావం ఫలితంగా ఈ విజయాన్ని సాధించాడు. ఈ ప్రయాణంలో ఆశీర్వదించిన కుటుంబ సభ్యులు, గురువులు, స్నేహితులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. తన వైద్య సేవా ప్రయాణానికి మీ ఆశీర్వాదాలు కోరుకుంటున్నాం. ఈ సందర్భంగా

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తనయుడు, సత్య సాయి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో మంజువాణి తనయుడు ఈరోజు డాక్టర్ కోర్సును పూర్తి చేసి నియోజకవర్గంలో ప్రజాసేవకు అంకితం అవుతున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతం పలుకుతున్నారు.



## ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వైకాపా రచ్చబండ కార్యక్రమం

**- నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న**



**అమరాపురం ఫిబ్రవరి 22 సీమవార్త** : మండల పరిధిలో శివరం గ్రామపంచాయతీ పరిధిలో కే శివరం గ్రామంలోని కరియమ్మ దేవాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్థానిక పంచాయతీ వైకాపా కన్వీనర్ ఏసన్న అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం కోసం ప్రభుత్వానికి డిమాండ్ చేయడమే రచ్చబండ కార్యక్రమం ఉద్దేశం అన్ని మడకశిర నియోజకవర్గం వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న తెలిపారు. వైకాపాసీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ లక్ష్యంగా కృషి చేయాలని స్థానిక నాయకులను విన్నవించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి రచ్చబండ కార్యక్రమాన్ని వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. స్థానిక నాయకులు వీరభద్రప్ప, మారప్ప ,రంగస్వామి, స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లిపిఎస్ హెచ్ఎం ల సమస్యలు పరిష్కరించండి....

## శ్రీ సత్య సాయి జిల్లా పిఎస్ హెచ్ఎం జిల్లా అధ్యక్షులు పి మహబూబ్ షరీఫ్......



**తనకల్లు, ఫిబ్రవరి 21 సీమ వార్త న్యూస్...:** అనంతపురం టౌన్ నందలి ఉపాధ్యాయ భవనం నందు ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జ.ఎ. ప్రసాద్, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి మహబూబ్ షరీఫ్. అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి రంగా రెడ్డి, బండారు సూర్యనారాయణ కార్యదర్శులు సాయి రామ్ నాయక్ , ఆర్ సత్యనారాయణ రెడ్డి, రవీంద్ర నాయక్ మరియు ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని కేలండర్ ఆవిష్కరణ చేసి సమస్యలపై చర్చించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం కోసం మోడల్ ప్రైమరీ పాఠశాలలను సరి కొత్త సంస్కరణలతో ప్రవేశపెట్టడం జరిగింది. దీంట్లో భాగంగా స్కూల్ అసిస్టెంట్స్ ను ప్రైమరీ స్కూళ్ళలో పిఎస్ హెచ్ఎంలుగా నియమించుటకు అవకాశం కల్పించింది కాని ఎటువంటి జాబ్ ఛార్ట్ ప్రకటించలేదు.

1.పిఎస్ హెచ్ఎంల జాబ్ ఛార్ట్ ప్రకటించాలి.
2. రాబోయే బదిలీల్లో స్కూల్ అసిస్టెంట్ లుగా తిరిగి వెళ్ళుటకు విల్లింగ్ ఉండే వారికి ప్రాధాన్యత కల్పించాలి.
3. హైస్కూల్ లలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రత్యేక ఖణ×ూజు కేటాయించాలి.
4 పిఎస్ హెచ్ఎమ్ హోదాను గ్రేడ్ -3 హెచ్ఎమ్ లుగా మార్పు చేయాలి.
5 భోదనేతర పనులకు విముక్తి కల్పించాలి.
6.ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలకు వాచ్ మెన్ పోస్ట్ మంజూరు చెయ్యాలి.
7 పిఎస్ హెచ్ఎం లకు అదనంగా అలవెన్స్ ఇవ్వాలి.
8. టెట్ పై రివ్యూ పిటిషన్ వెయ్యాలి.
9. జ౹ూా వెంటనే రద్దు చెయ్యాలి.
10. పి ఆర్ సి కమిటీని వెంటనే వేయాలి. ఐ ఆర్ 30 శాతం ప్రకటించాలి.

తదితర అంశాలు తక్షణమే పరిష్కారించాలని డిమాండ్ చెయ్యడం జరిగింది.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం





**లేపాక్షి ఫిబ్రవరి సీమ వార్త** :లేపాక్షి మండలం చోళ సముద్రం పంచాయతీ నాగానపల్లెలో ఆదివారం ఉదయం గ్రామంలో వెలిసి ఉన్న ఆలయం లో లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ రమానందన్, బెంగళూరు నరసింహమూర్తి, గ్రామ పెద్దలు నరసింహప్ప లు ఆలయం వద్ద శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవాన్ని దగ్గరుండి ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారికి తీర్థ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గా నాని, రాజేష్, శ్రీధర్, పెద్ద ఎత్తున భక్తాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిమ్స్ సవేరా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు




**మడకశిర ఫిబ్రవరి 22 సీమ వార్త:** మండల పరిధిలోని రేకులకుంట గ్రామం లో కిమ్స్ సవేర ఆసుపత్రి వైద్య బృందం గుండె కంటి కి సంబంధించి ఉచిత వైద్య శిబిరం కీ"శే"యజమానప్ప నరసింహెగౌడ్ జ్ఞాపకరార్థం వారి కుమారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలం పరిధిలోని ఆర్ అనంతపురం పంచాయితీ రేకుల కుంట గ్రామం లో యజమానప్ప నరసింహా గౌడే జ్ఞాపకార్థం గా కుమారులు ఆధ్వర్యంలో ఉచిత గుండె మరియు కంటి వైద్యం అనంతపురం జిల్లా కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి వైద్య బృందం చేత రేకుల కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో 200 మంది వరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన వృద్దులు యువకులు స్థానిక ప్రజలుకు జిఆర్, బియస్, బీపీ, ఈసీజీ, 2 డీ ఎకో, వంటి టెస్ట్ లను చేశారు .ఈ కార్యక్రమం లో గుండెకు సంబంధించిన వైద్యులు ఆది శేషు 2డి ఎకో టెక్నీషియన్ నాగరాజు కంటి వైద్యులు మహ్మద్ ఇర్ఫాన్ డెంటల్ వైద్యులు సవేరా మార్కెటింగ్ మేనేజర్ సిద్ధిక్, నర్సులు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 80 వ వసంత వేడుకలు.



**పెనుకొండ ఫిబ్రవరి 22 సీమవార్త:** పట్టణంలోని విజయనారాయణ గుప్త,వసంతలక్ష్మీ ల 80వ వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సర్వసేట్టి కన్వన్షన్ హాలులో ఆర్యవైశ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్యులు పూల మాలలు వేసి సత్కరించారు. ఆయు రారోగ్యంగా ఉండలని వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం బోజన వితరణ గావించారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**-- ఎమ్మెల్యే బాలకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**





**లేపాక్షి ఫిబ్రవరి సిమా వార్త** : హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో మాజీ మున్సిపల్ చైర్మన్ రావెళ్ల నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం లేపాక్షి మండలంలోని కంచి సముద్రం పంచాయతీ బసవనపల్లి, గలిబి పల్లి గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సిమెంట్ రోడ్డు పనులకు టిడిపి నాయకులు భూమి పూజ నిర్వహించారు. బసవన పల్లి పెద్ద చెరువు కింద నుంచి కంచి సముద్రం వెళ్లే రహదారికి, గలిబి పల్లి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే బాలకృష్ణ నిధులు మంజూరు చేశారని, దీంతో సిమెంట్ రోడ్డు పనులు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గ్రీన్ పార్క్ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్ గౌడ్ చెరువు సంఘం అధ్యక్షుడు సిటీ ఆంజనేయులు, ఈడిగ చంద్రశేఖర్ గౌడ్, విశ్వనాథ్,ఆదిమూర్తి, గంగాధరప్ప, తిప్పి రెడ్డి, అంజి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి పెన్షన్ భవనంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68వ వర్ధంతి కార్యక్రమం




**. గుత్తి. సీమ వార్త. ఫిబ్రవరి 22.** పట్టణంలోని ప్రభుత్వ పెన్షన ర్ల భవనంలో ఆదివారంనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వర్ధంతి కార్యక్రమం కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు,సెక్రెటరీ రామ్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు,జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి పూల మాల వేసిఘనంగా నివాళులర్పించారు. కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ ఈయన మక్కాలో జన్మించారు. మౌలానా అంటే ముస్లిం మత గ్రంధా లను అవ పొసన పట్టిన వాడు అని అర్ధం. ఈయన ఖురాన్, హాదీశ్ గ్రంధా లను మొత్తం అధ్యయనం చేశాడు. అలాంటి ఈయన హిందూ మెజారిటీ భారత దేశ మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, లక్ష్మి నారాయణ రెడ్డి, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, దేవదాస్, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి,విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు బకాయి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మార్చి 6న కాంట్రాక్టర్లు రాష్ట్రవ్యాప్త ప్రతిఘటన

**బళ్లారి, ఫిబ్రవరి 22 సీమ వార్త:** గత మూడు సంవత్సరాలుగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ. 37,000 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి, లేకుంటే మార్చి 6న బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో రాష్ట్రంలోని అన్ని కాంట్రాక్టర్లతో కలిసి భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. మంజునాథ్ హెచ్చరించారు. నగరంలోని పోలా హోటల్‌లో ఆదివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం నిర్వహించి, రాష్ట్ర కాంట్రాక్టర్లు తమ పొలం, ఇళ్ల ఆస్తులను తనఖా పెట్టారని, పిడబ్ల్యుడి, ఆర్‌డిపిఆర్, జలవనరులు సహా ఐదు లేదా ఆరు విభాగాల కాంట్రాక్ట్ పనులు పూర్తి చేశారని, గత ప్రభుత్వం హయాంలో జరిగిన పనులు అంటూ సాకు చూపి కాంట్రాక్టు డబ్బు విడుదలలో జాప్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల మాకు చాలా ఆర్థిక నష్టం వాటిల్లింది. పిడబ్ల్యుడి శాఖ నుండి రావాల్సిన రూ.8370 కోట్లు, ఆర్‌డిపిఆర్ నుండి రూ.3800, జలవనరుల శాఖ నుండి రూ.13000, మైనర్ ఇరిగేషన్ శాఖ నుండి రూ.3000, పట్టణాభివృద్ధి శాఖ నుండి రూ.2000, గృహనిర్మాణ శాఖ నుండి రూ.2000 కోట్లు, కార్మిక శాఖ నుండి రూ.2006, బిబిఎంపి నుండి రూ.2000 కోట్లు, కార్మిక శాఖ నుండి రూ.2600 కోట్లు, మొత్తం రూ.37,000 కోట్లు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు 100 పేజీల దాఖలాలతో కూడిన వినతి పత్రం సమర్పించామన్నారు. ప్రభుత్వం మా సమస్యను తీవ్రంగా పరిగణించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



మా కాంట్రాక్ట్ బిల్లుల బకాయిలు పెండింగ్‌లో ఉంచి, పది జిల్లాలను కలిపి, కాంట్రాక్టును బయటి వ్యక్తులకు ప్యాకేజీగా ఇస్తున్నారు. వారు ఇస్తున్న సబ్‌కాంట్రాక్ట్ కారణంగా మేము పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం వెంటనే మా పెండింగ్ డబ్బును విడుదల చేసి, పనులను మాకు నేరుగా కాంట్రాక్ట్ చేయాలని మేము డిమాండ్ చేసాము. మా అసోసియేషన్ కు చెందిన 67 మంది డైరెక్టర్లు, అన్ని జిల్లాల జిల్లా అధ్యక్షులు సమావేశమై ఒక రోజు పని నిలిపివేస్తారు. ఆ తర్వాత రాష్ట్రంలోని అందరు కాంట్రాక్టర్లు కలిసి బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద నిరసన చేపడతారు. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వచ్చి మాకు స్పష్టమైన హామీ ఇచ్చి మాట్లాడితే, మేము పోరాటం విరమించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. మా పోరాటం లేదా నిరసన ప్రభుత్వంతో వివాదం కాదు, మేము మా డబ్బు కోసం పోరాడుతున్నాము. మేము మా సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లాము. ఆయన అదిగో ఇదిగో అంటున్నారు దీనివల్ల మా ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుంది మరియు మా కుటుంబాలు వీధిన పడవచ్చు. కాబట్టి, ప్రభుత్వం వెంటనే మా పెండింగ్ బిల్లులు తక్షణం విడుదల చేయాలని ఆర్. మంజునాథ్ డిమాండ్ చేశారు.

బళ్లారి జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమాశంకర్ రెడ్డి, నాగప్ప నాగరాజ్ రాజశేఖర్, ప్రదీప్, సిద్దేష్ తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా పుట్టపర్తి డిఎస్పి కుమారుడి నిశ్చితార్థ కార్యక్రమం..

- నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సింధూర,మాజీ మంత్రి పల్లె కుటుంబ సభ్యులు
- నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి పల్లె కుటుంబ సభ్యులు

**జిల్లా బ్యూరో పుట్టపర్తి ఫిబ్రవరి22 (సీమవార్త) :-** పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ కుమారుడు మనోజ్ కుమార్ వెడ్స్ మౌనిక నిశ్చితార్థం కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పివికేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి మరియు ఆయన కుమారుడు వియాన్,కుమార్తె వన్స్ లు హాజరయ్యారు.ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం తూముకుంట చెక్ పోస్ట్ లోనీ ఓ కళ్యాణ మండపంలో నిర్వహించిన పుట్టపర్తి డీఎస్పీ విజయకుమార్ ఆయన సతీమణి లక్ష్మీదేవిల కుమారుడు మనోజ్ కుమార్ వెడ్స్ మౌనిక ల నిశ్చితార్థం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి వారి పిల్లలు వియన్ ,వన్స్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే పల్లె సింధూర ,భర్త పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అనంతరం మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసి డీఎస్పీ విజయకుమార్ కుమారుడు మనోజ్ కుమార్ వెడ్స్ మౌనిక లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తికి చెందిన పలువురు కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,సత్యసాయి జిల్లా పోలీస్ అధికారులు, పుట్టపర్తి నియోజకవర్గ సబ్ డివిజన్ సీఐలు శ్రీనివాస్ గౌడ్ సురేష్ కుమార్ , మారుతి శంకర్ ,ఎస్సైలు మల్లికార్జున్ రెడ్డి ,గోపికృష్ణ క్రాంతికుమార్ నారాయణరెడ్డి , సతీష్ కుమార్ ,పోలీస్ సిబ్బంది తనదితరులు పాల్గొన్నారు.





# డిసెంబర్‌లో బళ్లారి ఉత్సవాన్ని జరుపుకుందాం








- జిల్లా కళావైభవ సాంస్కృతిక ఉత్సవం ప్రారంభోత్సవంలో ఎంపీ తుకారాం

**బళ్లారి, ఫిబ్రవరి 22 సీమ వార్త:** బళ్లారి జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నగరంలోని జోలాద్రాశి దొడ్డనగౌడ రంగ మందిరంలో జిల్లా కళావైభవ సాంస్కృతిక ఉత్సవాన్ని ఎంపీ తుకారాం ప్రారంభించారు. పిల్లలను పుస్తకాల పురుగులుగా మార్చకుండా, కళ మరియు సంస్కృతిలో కూడా పాలుపంచుకుంటే, వారు మానసిక స్థిరత్వంతో మెరుగైన జీవితాన్ని కనుగొనవచ్చని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నాటకాల ద్వారా ప్రకృతిని ప్రేమించడం మరియు సత్యం, ధర్మాన్ని అనుసరించడం నేర్చుకోవాలన్నారు. బళ్లరిరాఘవ, జోలాద్రాశి దొడ్డనగౌడ మరియు ఇతరులు బళ్లారి జిల్లా కళా రంగానికి చేసిన కృషి అపారమైనది. డిసెంబర్ నాటికి అందరం బళ్లారి ఉత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తామని ఆయన అన్నారు. గడిగనూరు, పి.కె. హళ్లి, కుదుతిని, తోరణగల్లు రైల్వే స్టేషన్లను అప్‌గ్రేడ్ చేస్తారు. బళ్లారిలోని మోతీ రైల్వే ఓవర్‌బ్రిడ్జిని అభివృద్ధి చేస్తారు. వేణివిరాపూర్ నుండి సుధాకర్ వరకు నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం, రూ.160తో ఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయి, పిల్లల్లో అవగాహన కల్పించడానికి వాటిలో ప్రతిదాన్ని ఉపయోగించాలనే ప్రణాళిక ఉంది. ప్రస్తుత థియేటర్ నిర్మాణం జరిగి 30 సంవత్సరాలు గడిచిందని లిడ్కర్ అధ్యక్షుడు ముందరగి నాగరాజ్ అన్నారు. దానిని పునరుద్ధరించడానికి బదులుగా, సమీపంలో తగినంత స్థలం ఉన్నందున ప్రజాప్రతినిధులు మరో గ్రాండ్ థియేటర్ నిర్మాణంపై చర్చించాలి. కెఎంఆర్‌సి నిధులతో భవనాన్ని నిర్మించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. మే-చివరి లేదా జూన్‌లో 88వ అఖిల భారత కన్నడ సాహిత్య సమ్మేళనాన్ని నిర్వహించడానికి కసప పరిపాలన సన్నాహాలు చేస్తోందని కసప జిల్లా అధ్యక్షుడు నిష్టి రుద్రప్ప అన్నారు. 69 సంవత్సరాల తర్వాత బళ్లారిలో జరిగే ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి సహకారం అవసరమని ఆయన అన్నారు. కళాకారులకు మరింత సహకారం అవసరమని కాంట్రాక్టర్ మసిదిపూర్ చంద్రశేఖర్ గౌడ అన్నారు. స్పోర్ట్స్ హాస్టళ్ల మాదిరిగానే ఆర్ట్స్ హాస్టళ్లను నిర్మించాలని ఆయన అన్నారు. జిల్లాలోని సిరుగుప్పకు చెందిన జానపద కళాకారుడు సాధు రాయప్పకు సుభద్రమ్మ మన్సూర్ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఆడిటర్ సిరిగేరి పన్నరాజ్, రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ హెగ్డే, అలివేలు సురేష్, కన్నడ మరియు సాంస్కృతిక శాఖ సహాయ డైరెక్టర్ బి. నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. కళాకారుల సంఘం అధ్యక్షుడు శంకర్ బండే యల్లంగౌడ స్వాగత మరియు ప్రారంభ ప్రసంగం చేశారు. తరువాత, వివిధ జానపద, సంగీత మరియు నృత్య కళాకారులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

## అబ్రద కబ్రా...డిక్కీ బాబు..!!

-మొదటిపేజీ తరువాయి

తరువాత 2026 వ సంవత్సరం జనవరిలో నెలలో క్రిష్ణ రెడ్డి ఫిర్యాది వద్దకు వచ్చి మిగిలిన పది లక్షల రూపాయలు ఇస్తే ఆ మహిమ గల రాగి చెంబుని తయారు చేసి అమ్మిస్తానని చెప్పగా ఆ మోసపు మాటలు నమ్మని ఫిర్యాది తనకు రైస్ పుల్లింగ్ మహిమ రాగి చెంబు వద్దు తాను ఇచ్చిన పది లక్షల రూపాయలు తిరిగి ఇవ్వమని ముద్దాయిని అడిగినాడని. అందుకు ముద్దాయి డబ్బులు ఇవ్వను, తన ఇంటికి వస్తే మహిమ గల రాగి చెంబు ఇస్తానని చెప్పినాడని, కొన్ని రోజుల తరువాత ఫిర్యాది 2026 జనవరి నెల చివరన తలుపుల గ్రామంలోని ముద్దాయి ఇంటికి వెళ్ళగా ఒక రాగి చెంబుని ఫిర్యాదికి ఇచ్చి కొన్ని రోజులు దీనిని నీ దగ్గరే పెట్టుకో, తరువాత దాన్ని అమ్మి డబ్బులు ఇస్తానని చెప్పినాడని. ఆ తరువాత ఫిర్యాది చాలా సార్లు రాగి చెంబుని అమ్మి డబ్బులు ఇవ్వమని ముద్దాయిని అడిగినాడని. 2026 వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో శివరాత్రి రోజున అనగా 15-02-2026 వ తేదీన ఫిర్యాది తలుపుల గ్రామంలోని ముద్దాయి క్రిష్ణా రెడ్డి యురాఫ్ డీకే బాబు ఇంటికి వెళ్లి ముద్దాయి ఇచ్చిన మహిమ రాగి చెంబుని తిరిగి అతనికి ఇచ్చి ఫిర్యాదికి ఇవ్వవలసిన పది లక్షల రూపాయలు ఇవ్వమని అడగగా అందుకు ముద్దాయి మహిమ గల రాగి చెంబుని తీసుకొని నాకే నువ్వు పది లక్షల రూపాయలు ఇవ్వాలని ఆ డబ్బులు ఇవ్వకపోతే నిన్ను చంపుతానని, తన ఇంట్లో ఫిర్యాదిని బందించి తన మెడపై కత్తి పెట్టి ఫిర్యాదిని చంపుతానని బెదిరించగా, ఫిర్యాది భయపడి తన స్నేహితులకి విషయం చెప్పగా వారు ముద్దాయి ఇంటి వద్దకు వచ్చి నగదు రూపంలో మూడు లక్షల రూపాయలు ఇచ్చినారని. ముద్దాయి క్రిష్ణా రెడ్డి మిగిలిన ఏడు లక్షల రుపాయలుకు ఫిర్యాదితో బలవంతంగా ఏడు ప్రాంసరీ నోట్ల పై బలవంతంగా సంతకం చేయించుకుని, ఏడు లక్షలు ఇవ్వకపోతే ఫిర్యాదిని చంపుతానని బెదిరించినాడని.

ఈ విషయమై ఫిర్యాది ఇచ్చిన ఫిర్యాదు మేరకు తలుపుల పోలీస్ స్టేషన్లో ఈనెల 21 తేదీన పై కేసులో ముద్దాయిల గురించి రాబడిన సమాచారం మేరకు, సి ఐ , కదిరి రూరల్ సర్కల్ , ఎస్ ఐ తలుపుల పిఎస్ మరియు సిబ్బంది కలసి తనకల్లు మండలం, రాకుంటపల్లి గ్రామానికి సమీపములో, కొక్కంటి క్రాస్ ్శీ మహమ్మదాబాద్ క్రాస్ రోడ్డు ్-జంక్షన్ వద్ద వాహనాలు తనికీ చేయుచుండగా, తనకల్లు వైపు నుండి వచ్చిన ్సూ-40-ఖఫీ-2349 బ్లాక్ ఫార్చునర్ వాహనము తనిఖీ చేయగా పై కేసులోని ముద్దాయి చింతకుంట క్రిష్ణా రెడ్డి ఏ ఃఖ బాబు ఏ డిక్కి బాబు ఉండగా, అతనిని మహజరుదారుల సమక్షంలో ఈనెల 21న తేదీన సాయంత్రము 5-30 గంటలకు అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్పి తో పాటు సిఐ నాగేంద్ర, తలుపుల ఎస్ఐ చెన్నయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు



**టి సుండుపల్లి ఫిబ్రవరి 22 సీమ వార్త :** సుండుపల్లె - రాయచోటి రోడ్డు మార్గంలో రాచం వాండ్ల పల్లి సమీపంలోని అడవిలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు .. సుండుపల్లె నుండి బొలెరో టెంపో రాయచోటికి వెళ్తుండగా రాయచోటి నుండి ద్విచక్ర వాహనంలో భవన నిర్మాణ కార్మికులు సుండుపల్లెకు వస్తుండగా ఇరు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో విశ్వనాధ్ (40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. షేక్ షా ( 27 ) మరియు నాగూర్ (25) లకు తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి





**మడకశిర ఫిబ్రవరి 22 సీమ వార్త** మండలం పరిధిలోని కల్లుమరి గ్రామం లో మారెమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఆదివారం మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం. ఎస్. రాజు సతీమణి ఎం. ఎస్ ఉమదేవి పాల్గొన్నారు. అనంతరం గ్రామ మహిళలు ఉమాదేవి కి ఘనస్వాగతం పలికారు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిరు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గుండుమల చంద్రప్ప రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, పలువురు టిడిపి నాయకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాదోప వాదాల నడుమ కోపరేటివ్ టౌన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం.





**గుత్తి . సీమ వార్త. ఫిబ్రవరి 22.** పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన దిగుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం ఖాతాదారులు పాలకవర్గ సభ్యుల మధ్య వాదోపవాదాల మధ్య సాగింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలకు వాస్తవాలు చెప్పడానికి ఇది వర్గాలు ప్రయత్నించడంతో సమావేశంలో గందరగోళం నెలకొంది. కోపరేటివ్ టౌన్ బ్యాంక్ అధ్యక్షులు అబ్దుల్ జిలాన్ ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభమైంది. సమావేశంలో పొలంకవర్గ సభ్యులు మాట్లాడుతుండగా బ్యాంకు ఖాతాదారుడు గుత్తి ఆర్ఎస్ కు చెందిన లడ్డు శ్రీనివాసులు బ్యాంక్ తనకు అన్యాయం చేసిందని సభలో అందరి ముందు ప్రస్తావించారు. పాలకవర్గ సభ్యుల వ్యవహార శైలి వల్ల తాను బ్యాంకులో కొలువపెట్టిన తన ఇల్లును మార్కెట్ విలువ కన్నా తక్కువకు అమ్మడమే కాక తాను బ్యాంకు బకాయి పడ్డ సొమ్మును వారి ఖాతాలో కలుపుకొని మిగతా సొమ్మును తన ఖాతాలో జమ చేయకుండా పక్కదారి పట్టించాలని శ్రీనివాసులు విమర్శించారు. దీంతో పాలకవర్గ సభ్యులు శ్రీనివాసులు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యాంకు పరువు తీయాలని శ్రీనివాసులు పథకం ప్రకారం పని చేస్తున్నాడని వారు విమర్శించారు. అయితే మార్కెట్ విలువకు అనుగుణంగా తన ఇల్లును వేలం వేయాల్సి ఉండగా తక్కువ ధరకు వెళ్లడంతో పాటుగా ఇంటిని వేలం వేస్తున్నట్లు కనీసం తనకు సమాచారం సకాలంలో ఇవ్వలేదని శ్రీనివాసులు విమర్శించారు. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటూ గందరగోళం మధ్యలోని పాలకవర్గ సమావేశం జరిగింది అయితే బ్యాంకు పాలకవర్గం తనకు అన్యాయం చేసిందని శ్రీనివాసులు ఆరోపిస్తుండగా బ్యాంకు పాలకు వర్గ సభ్యులు శ్రీనివాసులు పథకం ప్రకారం పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఏది ఏమైనాప్పటికీ గతంలో ఏడూ లేని విధంగా ఆదివారం జరిగిన కొద్ది కోఆపరేటివ్ పాలకవర్గ సర్వసభ్య సమావేశం ఆరోపణలు మధ్య తీవ్ర ఉత్కృత్తతకు దారితీసి ఖాతాదారులను అయోమయం లో పడవేసింది

## నేతలు మారిన... రైతు తలరాత మారదా..!!

-మొదటిపేజీ తరువాయి

సాగుతుంది. ముఖ్యంగా నేటి పొదుపు లో భాగంగా స్ప్రింక్లర్లు సబ్సిడీపై ప్రభుత్వం అందించింది.అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం కొందరికే లభించింది.ఈ నేపథ్యంలో ప్రతి గ్రామం నుండి కనీసం 10-20 శాతం మంది కుటుంబాలకు కుటుంబాలే ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళారు .ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో వలస జీవులు మొత్తం దాదాపు బెంగళూరు నగరానికి తరలివెళ్లారు. నిజం చెప్పాలంటే సంవత్సరాల తరబడి అక్కడే తీస్తవేశారు .అవసరాన్ని బట్టి ( రేషన్ బియ్యం తీసుకునేందుకు, ఓటువేసేందుకు, పింఛన్లు తీసుకునేందుకు, పిల్లల చదువులకు ఫీజులు చెల్లించేందుకు) స్వగ్రామాలకు వచ్చి వెళుతున్నారు. బెంగళూరు నగరంలో అనుభవం లేని పనుల్లో చేరి ప్రాణాలకు ముప్పుతెచ్చుకున్న సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని బాధలు ఉన్నా స్వగ్రామానికి వస్తె అప్పుల వారి తాకిడి ఒకవైపు, కుటుంబపోషణ కూడా కష్టంగా మారుతుంది. అక్కడే ఉంటే కొంచెం కొంచెం వచ్చే సంపాదనను బట్టి అప్పులు తీర్చుకునే అవకాశం తో పాటు పిల్లల చదువులకు కనీసం ఫీజులు చెల్లించే వెసులుబాటు ఉంటుందని వలసజీవుల మాటల్లో వినబడుతుంది. ఏది ఏమైనా రైతులేనిదే రాజ్యం లేదు..రైతులేనిదే పంటలు లేవు..రైతులు లేకుండా పంటలు పండవు. ఎన్నికోట్ల డబ్బులు చేతిలో ఉన్నా రైతులు పండించకుండా మన కడుపులు నిండవు..ఈ నిజాన్ని పాలకులు పూర్తిగా పూర్తిగా మరచిపోతున్నారు. నిజంగా వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ఏదైనా పాలకులు ఎవరైనా విఫలమైనారని చెప్పక తప్పదు.దేశ భవిష్యత్ చక్కగా ఉండాలంటే రైతన్నను ప్రోత్సహించాలి. వ్యవసాయ రంగానికి ఎన్ని రాయితీలు ఇచ్చినా ప్రభుత్వాలకు వచ్చే నష్టం ఏమి ఉండదని పాలకులు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను బెదిరిస్తున్న అమెరికా : సీపీఐ

**తాండూర్ :** అమెరికా దేశం సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను బెదిరింపులకు గురిచేస్తుందని సీపీఎం పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యుడు దాగాం రాజారాం ఆరోపించారు. సీపీఎం తాండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో రెడ్ బుక్ డేను నిర్వహించారు. అమెరికా సామ్రాజ్యవాదం అనే పుస్తకంపై నిర్వహించిన పుస్తక పఠనంలో ఆయన మాట్లాడారు. సామ్రాజ్యవాద దురగతాలను ఎండగట్టాలి అనే ఉద్దేశ్యంతో 1948 ఫిబ్రవరి 21న లండన్‌లో ముద్రితమైన కమ్యూనిస్టు ప్రణాళిక మేనిఫెస్టో విడుదలై ప్రకంపనలను సృష్టించిందని పేర్కొన్నారు. భారత దేశం పైన సుంకాలు విధించి హెచ్చరికలు చేసిందని తెలిపారు. రష్యా, చైనాలు దీటుగా సమాధానాలు చెబుతుండగా, పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే మనం మోదీ నాయకత్వాన,ఒక్క మాట మాట్లాడటం లేదని ఆరోపించారు. అమెరికా సామ్రాజ్య వాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను తాకట్టు పెడుతున్నదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం నానయ్య, చెల్పుల శంకర్, బొల్లం రాజేశం, సోమ మొగిలి, లింగం బానేష్, నాయకులు పాల్గొన్నారు.


## పెద్దపల్లి జిల్లా కళాకారుల అభ్యున్నతికి సమర శంఖం.. గోదావరిఖనిలో సన్నాహక సమావేశం

**కోల్ :** ఎన్నికలకు ముందు కళాకారులకు ఇచ్చిన వాగ్దానాలు... హామీలు సాధించే దిశగా సమర శంఖం పూరిస్తున్నట్లు ప్రముఖ కళాకారులు స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ కళా రంగాల్లో నిష్ణాతులైన 24 విభాగాల కళాకారుల అభ్యున్నతికి కళాతోరణం ముందడుగు వేయడం శుభ సూచికమని పలువురు కళాకారులు అభిప్రాయ పడ్డారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో ఆదివారం కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. జిల్లాలోని 24 విభాగాలకు చెందిన కళాకారులు హాజరయ్యారు. కళాకారుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా కార్యచరణ రూపొందించుకున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను అమలు చేసే విధంగా కళాతోరణం బాధ్యత తీసుకొని ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని కళాకారులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధ్యపడుతుందని పేర్కొన్నారు. అనంతరం జనగామ తిరుపతి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను అవిష్కరించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కళాకారుడు సత్యనారాయణకు నివాళులర్పించారు. మంచిర్యాల జిల్లాల కళాకారులు శ్రీనివాస్, గంగ భవానీలు పాల్గొని ఈ ప్రాంత కళాకారుల ఐక్యత తమకు ఆదర్శమని కొనియాడారు. ఈ సమావేశంలో కళాకారులు అశోక్ వేముల, బడికెల గణేశ్, జక్కిని శ్రీలత నేత, మేకల శ్రీకాంత్, వేణుగోపాల్, నిర్మాతల సంఘం అధ్యక్షులు కొమ్ము కుమార్, సీనియర్ కళాకారులు దామెర శంకర్, శంకర్, సత్యవతి, రాజేశ్, మహేశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాడారం తండాలో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలోని మ్యాడారం తండా గ్రామంలో ఆదివారం బంజారాలా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 287 జయంతి భోగి బండార్ ఉత్సవాల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతు సేవాలాల్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దురాచారాలను అపోహలను ఆశాస్త్రీయమైన అపోహలను నమ్ముతు జీవిస్తున్న బంజారా జాతులను తన ఆలోచనలు ప్రసంగాలతో చైతన్యపర్చిన వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని గిరిజనులు సంతు సేవాలాల్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భుక్య భారతి చిరంజీవి, ట్రాన్స్ కో ఏడీఈ భుక్య జవహార్ లాల్ నాయక్, ఉప సర్పంచ్ గుగులోతు కిషన్, గ్రామ కార్యదర్శి రవి, గిరిజన నాయకులు, బంజార యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మస్కట్లో బొమ్మెన వాసి మృతి



**కథలాపూర్ :** కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన లోలపు శ్రీనివాస్ (40) అనే వ్యక్తి మస్కట్ దేశంలో అనారోగ్యంతో మృతిచెందినట్లు గ్రామస్తులు ఆదివారం తెలిపారు. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ స్థానికంగా దినసరి కూలీగా పనిచేశారు. అయినప్పటికి కుటుంబ పోషణ గడవడం కష్టంగా మారింది. శ్రీనివాస్ ఉపాధి నిమిత్తం మూడు నెలల క్రితం మస్కట్ దేశం వెళ్లగా అక్కడ అనారోగ్యంతో బాధపడుతుంటే తోటి మిత్రులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్సలు చేయిం చారు. చికిత్స పొందుతూ మూడు రోజుల క్రితం మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు ఆదివారం సమాచారం అందింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహం స్వగ్రామానికి పంపించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని బాధిత కుటుంబసభ్యులు కోరుతున్నారు.

# నగరంలోని ఒక సర్కిల్‌కు సక్కర కరిడప్ప పేరు పెట్టండి; టి.హెచ్.ఎం. బసవరాజ్



**.బళ్లారి. ఫిబ్రవరి 22 సీమ వార్త:** మరపురాని గొప్ప మరియు మంచి మనసున్న వ్యక్తి సక్కర కరిడప్ప పేరు మీద నగరంలోని ప్రధాన సర్కిల్‌లో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కర్ణాటక ఇతిహాస అకాడమీ జిల్లా అధ్యక్షుడు టి.హెచ్.ఎం. బసవరాజ్ అన్నారు. కన్నడ మరియు సాంస్కృతిక శాఖ, బళ్లారి మరియు జయ కల్చరల్ ఆర్ట్స్ ట్రస్ట్ సంయుక్తంగా జోలదరాశి దొడ్డనగౌడ రంగ మందిర్‌లో కన్నడ మరియు సాంస్కృతిక శాఖ, బళ్లారి మరియు జయ కల్చరల్ ఆర్ట్స్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన సత్కార్యపురుష సక్కర కరదిష్ నాటకాన్ని దీపం వెలిగించి మాట్లాడుతూ, బ్రిటిష్ కాలంలో సక్కర కరదెప్పన్ నిజాయితీపరుడైన కాంట్రాక్టర్ అని మరియు మరిస్వామికి గొప్ప భక్తుడని ఆయన అన్నారు. ఆయన మూడుసార్లు పూజలు చేసి దాసోహం చేసేవారు. నేటికీ ఆయన పేరు మీద దాసోహ మఠం ఉంది. ఆయన సమాధి మరిస్వామి మఠంలో ఉంది. బళ్లారి రైల్వే స్టేషన్, డీసీ ఆఫీస్, పోస్టాఫీస్, జడ్జి బంగ్లా, అల్లిపూర్ జైలు వంటి భవనాలను నిజాయితీగా నిర్మించి, మిగిలిన డబ్బును బ్రిటిష్ వారికి తిరిగి ఇచ్చాడు. ఆ భవనాలు ఇప్పటికీ బళ్లారిలో నిలిచి ఉండటానికి ఆయన నిజాయితీ సేవ ఒక ఉదాహరణ. మైసూర్ మహారాజుకు కూడా ఆయన పేరు తెలుసు. పేదలు మరియు అణగారిన వర్గాల కోసం ఆయన రోజువారీ పనులు చేసేవారు. ఆయన హాస్టల్‌లో చదువుకున్న వారు ఇప్పటికీ ఉన్నత స్థాయి అధికారులుగా పనిచేస్తున్నారు. దురదృష్టవశాత్తు, బళ్లారిలోని ఏ సంస్థలోనూ ఆయన పేరు ప్రస్తావించబడలేదు. ఆయన పేరిట ఏ సర్కిల్, కాలనీ, లేదా రోడ్డు లేకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తర్వాత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో, ఈ విషయం గురించి సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో మాట్లాడి, సక్కర కరదప్ప పునాదిని స్థాపించడానికి ప్రయత్నిస్తానని సిరిగేరి పన్న రాజ్ అన్నారు.కె జగదీష్ రచన మరియు దర్శకత్వం వహించిన సత్కార్యపురుష సక్కర కరదీశ నాటకాన్ని ప్రదర్శించారు. డాక్టర్ చారులత ఎంపీ నృత్య దర్శకత్వం వహించారు. సీనియర్ కాంట్రాక్టర్ మసిదీపూర్ సిద్ధరామగౌడ్, విద్యాశాఖాధికారి సాహితీ హెచ్ ఎం మల్లికార్జున, అశ్విని, విజయలక్ష్మి, చాముండేశ్వరి ప్రార్థనలు చేయగా, కె.జగదీష్ ప్రారంభోపన్యాసం చేశారు. ఎంపీ వీరేష్‌స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసా ఇంకెప్పుడు?



**కరీంనగర్ :** తెలంగాణ రాక ముందు తొలకరి వచ్చిందంటే ఎంతో మంది రైతులు పెట్టుబడి కోసం అరిగోస పడేది. చేతిలో చిల్లిగవ్వ లేక బ్యాంకుల చుట్టూ తిరేగేది. అక్కడ రుణం రాక వడ్డీ వ్యాపారులను ఆశ్రయించేంది. పంట దిగుబడి చేతికి రాగానే అమ్మి.. అసలు వడ్డీ కట్టేది. మళ్లీ సీజన్ రాగానే కథ పునరావృతమయ్యేది. స్వరాష్ట్రంలో ఈ పరిస్థితి మారింది. సరైన పెట్టుబడి ఉంటే రైతులు నిరందీగా పంటలు పండించగలుగుతారని భావించిన కేసీఆర్ సర్కారు, 'రైతుబంధు' అమలు చేసింది. ప్రతి ఎకరాకు ఏడాదికి 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించింది. సీజన్ ప్రారంభంలోనే ఖాతాల్లో నగదు జమ చేయడంతో రైతులకు పెట్టుబడి భారం తప్పింది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకొని, నిశ్చితంగా సాగు చేసుకునేది. కానీ, కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. రైతు భరోసా అమలుకు కాంగ్రెస్ సర్కారు ఆపసోపాలు పడుతున్నది. తరచూ ఇప్పుడూ అప్పుడూ అంటూ వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నది. సకాలంలో ఇవ్వకుండా రైతులను గోస పెడుతున్నది. సీజన్ ప్రారంభంలో వేయాల్సిన పంట పెట్టుబడిని సంక్రాంతికి వేస్తామని చెప్పి దాటవేసింది. ఆ తర్వాత జనవరి 26న ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి మరోసారి మాట తప్పింది. ఇప్పుడు ఎప్పుడిస్తారో తెలియని గందరగోళ పరిస్థితి ఉండగా, పరిషత్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆపుతున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుత పరిణామాలను చూస్తే ఎన్నికలకు ముందు రైతు భరోసా ఇచ్చి ఓట్ల పొందాలనే ఆలోచనలో ఉన్నట్టు అర్థమవుతున్నది. ఈ ఎన్నికలు జరిగేదెప్పుడు తమకు రైతు భరోసా వచ్చేదెప్పుడని రైతులు నిరాశకు గురవుతున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోని సర్కారు తీరుపై మండిపడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పథకానికి తూట్లు పొడుస్తున్నది. పథకం పేరు మార్చి ఎకరాకు ఏడాదికి 12 వేలు ఇస్తామని చెప్పినా.. అమలులో మాత్రం తీవ్ర జాప్యం చేస్తున్నది. అనేక సాకులు చూపి వేలాది మంది రైతులను ఈ పథకం నుంచి తప్పించింది. సాగుయోగ్యత లేని భూములపై ముందుగా అధికారులతో సర్వే చేయించిన సర్కారు, కరీంనగర్ జిల్లాలో 5,476 ఎకరాలను తొలగించింది. ఇప్పుడు సాగు చేసిన భూములకు మాత్రమే ఇస్తామని చెబుతూ.. శాటిలైట్ సర్వే ద్వారా ఇమేజ్ మ్యాపింగ్ చేసి అర్హులైన రైతులను ఎంపిక చేస్తామని మెలిక పెట్టింది. నిజానికి ఈ యాసంగి సీజన్ ప్రారంభంలో అంటే గత అక్టోబర్, నవంబర్‌లోనే రైతు భరోసా అందాల్సి ఉంది. అప్పుడు సంక్రాంతి వరకు ఇస్తామని మభ్యపెట్టింది. కానీ, ఇవ్వకుండా.. జనవరి 26కు వాయిదా వేసింది. ఆ గడువు కూడా దాటిపోయింది. అసలు రైతు భరోసా ఇస్తారా.. ఇవ్వారా..? అనేది ఎక్కడా స్పష్టత లేదు. అధికారులను అడిగినా కచ్చితమైన సమాధానం రావడం లేదు. జనవరి నుంచి అధికారుల నుంచి ఇదే సమాధానం వస్తున్నది. కానీ ఎప్పుడిస్తారనేది మాత్రం ఎవరూ చెప్పడం లేదు. ఈ నేపథ్యంలో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. వస్తుందనే నమ్మకాన్ని కూడా కోల్పోతున్నారు.

### సకాలంలో అందింది లేదు

కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా కింద ఎకరాకు ఏడాదికి 15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చింది. కేవలం 12 వేలు ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఏ ఒక్క సీజన్‌లో కూడా సకాలంలో అందించ లేకపోయారు. అందినా అర్హులైన రైతులందరికీ ఇవ్వలేకపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2023-24 యాసంగి సీజన్ మొదటి సారి వచ్చింది. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేటాయించిన నిధులనే ఎకరాకు 5వేల చొప్పున వచ్చింది. 2024 వానకాలంలో పూర్తిగానే ఎగ్గొట్టింది. 2024-25 యాసంగిలో మాత్రం మూడెకరాలు ఉన్న రైతుల వరకే ఇచ్చింది. అంతకు ఎక్కువ ఉన్న రైతులకు మొండిచేయి చూపింది. 2025 వానకాలంలో మాత్రం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పూర్తి స్థాయిలో ఇచ్చింది. ఇప్పుడు యాసంగి సీజన్ వచ్చే సరికి సాగు చేసిన భూములకే మాత్రమే రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర సర్కారు చెబుతున్నది. అందుకు శాటిలైట్ సర్వే ద్వారా ఇమేజ్ మ్యాపింగ్ చేసి అర్హులను నిర్ణయిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించారు. కానీ, యాసంగి సీజన్ మధ్యకు వచ్చినా ఈ దిశగా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకున్నట్టు కనిపించడం లేదు..

### భారం తగ్గించుకుంటున్న సర్కారు

రైతు భరోసాపై రైతుల్లో తీవ్రమైన గందరగోళం నెలకొన్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క సీజన్‌లో కూడా రైతులకు సకాలంలో రైతు భరోసా అందించ లేక పోయింది. నాట్ల సమయంలో ఇవ్వాల్సిన భరోసాను కోతల సమయంలో ఇవ్వడంతో సాగు అసరాలకు వినియోగించు కోలేని పరిస్థితి ఏర్పడుతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో వానకాలం పంటలకు ఏప్రిల్, మేలో.. యాసంగి పంటలకు అక్టోబర్, నవంబర్‌లో రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతుబంధు జమయ్యేది. కాంగ్రెస్ పాలనలో అసలు సకాలంలో అందకపో వడం ఒక ఎత్తయితే.. వచ్చినప్పుడు కూడా అర్హులైన రైతుల్లో చాలా మందికి అందడం లేదు. 2024-25 యాసంగి సీజన్‌లో జిల్లాలోని అనేక మంది అర్హులైన రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ కాకపోవడమే అందుకు నిదర్శనం. ఆ సీజన్‌లో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 2,09,450 మంది రైతులను అర్హులుగా గుర్తించి 213.95 కోట్లు కేటాయించారు. కానీ, కేవలం 1,95,945 మంది వివరాలు మాత్రమే అధికారుల వద్ద ఉండగా వాటిని మాత్రమే ట్రెజరీకి పంపించారు. మిగిలిన 13,505 మందికి అన్యాయం జరిగింది. అంతే కాకుండా భూభారతి (ధరణి) పోర్టల్లో భూములు నమోదై ఉన్న రైతులకు కూడా రైతు భరోసా అందలేదు. సాగు యోగ్యమైన భూముల సర్వే చేసినప్పుడు అధికారులు రీ సర్వే సెటిల్‌మెంట్ రిజిస్టార్ (ఆర్ఎస్ఆర్)లో నమోదు చేశారు. అందులో విస్తీర్ణం తక్కువ ఉండి, పట్టాదారు పాసు పుస్తకంలో ఎక్కువ ఉన్న రైతులకు ప్రభుత్వం మొండి చేయి చూపింది. అంతేకాకుండా పట్టాదారు పాసు పుస్తకంలో ఉన్న పూర్తి స్థాయి భూమికి రైతు భరోసా అందలేదు. రైతు భరోసా అమలుకు క్రాప్ బుకింగ్ పోర్టల్‌ను కూడా పరిగణలోకి తీసుకున్నారు. ఒకట్రెండు సీజన్లలో పంటలు సాగు చేయకుంటే ఖాళీగా చూపించారు. ఆ తర్వాత సాగు చేసినా వారికి కూడా ఇవ్వలేదు. ఇలాంటి సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు జిల్లాలో 16 వేలకుపైనే ఉన్నట్టు తెలుస్తున్నది. వీటిని పరిష్కరించాలనే ఆలోచనలో ప్రభుత్వం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఎంత తక్కువ విస్తీర్ణానికి రైతు భరోసా ఇస్తే అంత ఆదా అవుతుందనే ధోరణిలో ప్రభుత్వం కనిపిస్తున్నది. అందుకు అనేక సాకులు వెతుకుతోందనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

### పరిషత్ ఎన్నికలకు లింక్?

రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఈ యాసంగి సీజన్‌కు గతేడాది అక్టోబర్, నవంబర్‌లోనే రైతు భరోసా ఇవ్వాల్సి ఉంది. కుంటి సాకులు చెబుతూ వాయిదాల మీద వాయిదాలు వేస్తున్న ప్రభుత్వం ఈ పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నదనే ఆరోపణలు వస్తున్నాయి. వచ్చే జిల్లా, మండల ప్రజా పరిషత్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్‌కు ముందు రైతు భరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇదే నిజమైతే ఈ ఎన్నికలపై ఇప్పటి వరకు స్పష్టత లేదు. తమకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని మరోపక్క బీసీలు ఉద్యమించే పరిస్థితి కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముడిపెట్టి తమను ఎందుకు ఇబ్బందులు పెడతారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక సార్లు వాయిదాలు వేసిందని, ఇప్పుడు సీజన్ పూర్తికాక ముందైనా ఇవ్వాలని కోరుతున్నారు.

# యాసంగి సాయంపై నీలినీడలు..

**నిర్మల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ఎన్నికలకు ముందు అలవికాని హామీలిచ్చి అందలమెక్కిన తర్వాత సబ్బండ వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను నట్టేట ముంచింది. ఒకవైపు యూరియా కష్టాలు, మరోవైపు పంట పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు కష్టాల సాగును కొనసాగిస్తున్నారు. అటు బ్యాంకులు సహకరించక పోతుండడం, ఇటు ప్రభుత్వం కనికరించకపోవడంతో వారంతా మళ్లీ ప్రైవేటు అప్పుల బాట పడుతున్నారు. ఇప్పటికే చాలా మంది రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తీసుకొని సాగు చేస్తున్నారు. వీరంతా గత సీఎం కేసీఆర్‌ను దేవుడిలా అభివర్ణిస్తూ తమ సాగుకు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నాడని గుర్తు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు ప్రతి సీజన్‌కు ముందే పెట్టుబడి సాయం అందించి అప్పుల ఊబిలో కూరుకుపోయిన అన్నదాతలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పేరును రైతుభరోసా అని మార్చిందే గాని, అమలు చేయడంలో మాత్రం కుంటి సాకులు వెతుకుతున్నది. అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వం ఎకరాకు ఏడాదికి రూ.10 వేలు ఇవ్వగా, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎకరాకు రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి, అమలులోకి వచ్చే సరికి రూ.12 వేలుగా నిర్ణయించింది. అయితే దానిని కూడా అమలు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నది. ప్రస్తుత యాసంగి సీజన్ ప్రారంభమై దాదాపు మూడు నెలలు కావస్తున్నా నేటికీ రైతుభరోసా అందకపోవడంతో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 1,88,597 మంది రైతులు రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు. వీరికి పెట్టుబడి సాయం కింద రూ.268.85 కోట్లు విడుదల చేయాలి. మున్సిపల్ ఎన్నికలు ముగియగానే రైతు భరోసా అందజేస్తామని కొన్ని రోజులుగా ప్రభుత్వ పెద్దల నుంచి ప్రకటనలు వస్తున్నాయే తప్ప అవి ఆచరణకు నోచుకోవడం లేదు. ఎన్నికలు ముగిసి వారం రోజులవుతున్నా ప్రభుత్వం రైతు భరోసా ఊసెత్తడం లేదు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండడంతో రైతుభరోసా నిధుల విడుదలపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ప్రాదేశిక ఎన్నికల కోడ్‌ను బూచిగా చూపి ఈ యాసంగి సీజన్ భరోసా డబ్బులు ఎగవేసేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత యాసంగి సీజన్‌లో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా రైతులు దాదాపు 3 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. అధికారుల నివేదిక